
కోఠి డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లో..


జియాగూడ ఇంద్రాణి మహా విద్యాలయలో..


చార్మినార్ వద్ద..


గృహకల్పలో.. డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని, కేఆర్.రాజ్‌కుమార్


కట్టెలమండి బీజేపీ కార్యాలయంలో.. గోపాల్‌జీ తదితరులు


గుడిమల్కాపూర్‌లో..అమర్‌సింగ్, బంగారి ప్రకాష్


వేడుకల్లో డీఈఓ రోహిణి, కేఆర్.రాజ్‌కుమార్ తదితరులు


సరోజిని కంటి ఆసుపత్రిలో..

దశాబ్ది సంబురం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన అవతరణ వేడుకల్లో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


ఉస్మానియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఆశీష్‌కుమార్ యాదవ్



టోలిచౌకి రవీంద్రభారతి పాఠశాలలో..


నివాళులర్పిస్తున్న కేడీ ధినేష్ తదితరులు


గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన


నర్కీపూల్ బాగ్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో.. జడ్‌సీ వెంకన్న


రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో..డీ.ఆర్.గార్గ్


చందులాల్ బారాదరి విద్యుత్ శాఖ కార్యాలయంలో..


అజహరుద్దీన్‌తో గడ్డమీది హరినాథ్ గౌడ్


లాల్‌దర్వాజా మోడ్ వద్ద.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు


పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ బాలస్వామి


జెండా ఎగరవేస్తున్న శంకర్‌లాల్ యాదవ్


ఉస్మానియా మెడికల్ కళాశాలలో..


విజయనగర్‌కాలనీ రవీంద్రభారతిలో..


మురాద్‌నగర్ ఆర్‌బీఎస్‌లో...

ఎన్‌టీఆర్ స్మారక పురస్కారాల ప్రదానం



సుల్తాన్‌బజార్: తెలుగు ప్రజల కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటిన మహా నీయుడు ఎన్‌టీ.రామారావు అని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. ఆర్‌కే కళా సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుగ్గిరాల గోపాల కృష్ణయ్య విశ్వ విఖ్యాత, నటసార్వ భౌమ ఎన్‌టీ.రామారావు శత జయంతి వేడుకలు ఆదివారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఘనంగా నిర్వహించారు. వివిధ ఇనిస్టిట్యూట్లకు చెందిన విద్యార్థులు ప్రత్యేక ఆట పాటలతో ఆకట్టుకున్నారు. వేణుగోపాల చారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రముఖ గాయని వేమూరి మంజులతను, అనంత రామకృష్ణ శర్మలతో పాటు పలువురికి ఎన్‌టీఆర్ విశిష్ట పురస్కారాలను ప్రదానం చేసి అభినందించారు. కళా పోషకుడు లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ రంజిత్‌కుమార్, విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, వీరబోగ వసంత రాయులు, నటుడు మానిక్, సూర్యనారాయణ, అలీఖాన్, పాల్గొన్నారు.

సన్మానం


గాజుల అంజయ్యను సన్మానిస్తున్న పలు ఆలయాల కమిటీ ప్రతినిధులు

చార్మినార్: భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీకి నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపికైన గాజుల అంజయ్యను పలు ఆలయాల కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శనివారం రాత్రి గౌలిపురాలోని కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో గాజుల అంజయ్య బాధ్యతలు చేపట్టడంతో పలువురు ఆయనను అభినందించారు. రాకేష్ తివారి, మధుసూదన్ గౌడ్, కె.ఎస్.ఆనంద్‌రావు, మధుసూదన్ యాదవ్, హన్స్‌రాజ్, రాజేష్ భాయి, కైలాస్ పాల్గొన్నారు.

టాటా ఏస్ వాహనాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం

ఇద్దరికి గాయాలు

గోల్కొండ: టాటా ఏస్ వాహనాన్ని ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటన గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం యువకులను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.


హైదరాబాద్‌లో తెలంగాణ డెఫ్ క్రికెట్ అసోసియేషన్‌తో జరిగిన స్నేహపూర్వక టీ–20 క్రికెట్ సిరీస్‌లో విజయం సాధించిన తెలంగాణ హైకోర్టు స్టాఫ్ క్రికెట్ జట్టు. – సాక్షి, సిటీబ్యూరో